నవభూమి
www.navabhoomi.in
5 హైదరాబాద్
శనివారం
02 ఆగస్టు,2025

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి




**చేవెళ్ల, ఆగస్టు 01, నవభూమి :**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈఓ లక్ష్మణ్, చేవెళ్ల డివిజన్ నిదాదం రిపోర్టర్ నరేందర్ లు అన్నారు. శుక్రవారం నరేందర్ కుమారుడు అయాన్ సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధి నాగర్ గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, ఐడి కార్డు, ప్రభుత్వ పాఠశాల లోగో బెల్టులు ఎంఈఓ లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల విధానంలో భాగంగా పే బ్యాక్ సొసైటీ నినాదంతో ముందుకు సాగుతూ విద్యార్థుల విద్యకై ఈ కార్యక్రమం చేశామన్నారు. తమ కుమారుడు అయాన్ సిద్ధార్థ్ ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని, తోటి విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎంఈఓ లక్ష్మణ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినందుకు నరేందర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ గూడ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, దుర్గేష్, యాదయ్య, ఉపాధ్యాయులు కవిత, మనీషా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో రాజారెడ్డి సేవలు భేష్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 01:**విద్యార్థులను క్రమశిక్షణతో ఉత్తమంగా తీర్చిదిద్దడంలో రాజారెడ్డి ఉపాధ్యాయుడుగా చేసిన కృషి ఎనలేనిదని జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సురేష్ రెడ్డి అన్నారు.పురపాలక కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయుల సంఘాలు, రాష్ట్ర కమిటీలు, జిల్లా ఉపాధ్యాయుల సంఘాలు ఆయనను ఘనంగా సన్మానించాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 42 ఏళ్ల సుదీర్ఘ సేవలు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది వారి ఉన్నత భవిష్యత్తుకు వారధిగా నిలిచిన వ్యక్తి రాజారెడ్డి అని వారు కొనియాడారు. తన ఉత్తమమైన క్రమశిక్షణతో సాటివారికి ఆదర్శంగా నిలిచి ఉపాధ్యాయుడిగా సంఘంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించిన వ్యక్తి రాజారెడ్డిని ఆయన విద్యా రంగానికి మరిన్ని సేవలు చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల సంస్కృతిక ఉత్సవాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో వీరితో పాటు మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి. మండల విద్యాధికారులు ప్రభాకర్ ,నాగవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు బ్రహ్మచారి, అనిత ,రేవతి ,అలివేలు, సునీత ,రమాదేవి, అంజయ్య, జానకి రాములు, సోమిరెడ్డి, ఉపేందర్, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

### బిఆర్ఎస్ యువజన నాయకుడు చింతకింది కిరణ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 01:** చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నెలలు గడుస్తున్న ఇంతవరకు అమలు కాకపోవడం ప్రభుత్వానికి చేనేత కార్మికుల పై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని బిఆర్ఎస్ యువజన నాయకుడు చింతకింది కిరణ్ అన్నారు పురపాలక కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు లక్షల రుణమాఫీ చేస్తారని చెప్పి అమలు చేయడంలో జాప్యం చేస్తుందని ఆయన అన్నారు. దీనితో చేనేత కార్మికులకు లక్ష లోపు ఉన్న రుణమాఫీకి తిరిగి మళ్లీ వడ్డీ పడడంతో కార్మికులకు గుదిబండగా మారుతుందనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అమలు చేస్తానన్న రుణమాఫీని ప్రభుత్వం పూర్తి చేయాలని లేని పక్షంలో కార్మికులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# స్వయం ఉపాధి మార్గాల ద్వారానే ఆర్థిక మహిళలకు స్వావలంబన



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 01:**స్వయం ఉపాధి మార్గాల ద్వారానే మహిళలకు ఆర్థిక పురవృద్ధి ఉంటుందని మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలోనీ పద్మశాలి సభా వేదిక వద్ద శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. సందర్భంగా మహిళా సంఘం సభ్యులు నిర్వహించిన వివిధ రకాల వంటలతో పాటు వివిధ వస్తువులను ప్రదర్శన, అమ్మకానికి పెట్టారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయినా సరే ఫెస్టివల్ ని ప్రారంభించారు .అనంతరం మహిళా సంఘం సభ్యులు తయారుచేసిన వస్తువులను తిలకించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి మార్గాల ద్వారా మహిళలు ఇంట్లోనే ఉండి తయారుచేసి స్వయం ఉత్పత్తులను అమ్ముకొని ఆర్థికంగా అభివృద్ధి చెందొచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ రాజేష్, తదితరులు ఉన్నారు.

# సిపిఐ తాండూర్ మండల కార్యదర్శిగా కొండు బానేష్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:**సిపిఐ తాండూర్ మండల కార్యదర్శిగా కొండు బానేష్ 4వ సారి ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు బయ్యమొగిలి పాల్గొని నూతన కమీటీ ప్రకటించారు. కార్యదర్శిగా కొండు బానేష్,సహాయ కార్యదర్శులుగా నరాల ప్రహ్లాద్ మలిశెట్టి సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వాసాల నాగరాజు, కోశాధికారిగా పట్టి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాలిగామ సంతోష్.,ఇందారపు రాజేష్,ఎడ్ల గోపాల్,దాసరి లక్ష్మి, కామెర దుర్గయ్య,కొండ సాయికుమార్, మెట్టుపల్లి ధర్మయ్య, భోగి కృష్ణ, ఎలిగేటి భీమేష్,మీసాల సన్యాసి, కొడిప్యాక భాస్కర్, కరబోయిన కళ, పాల్గొన్నారు.




### డ్రగ్స్, గంజాయి

# మహమ్మారిని తరిమి కొట్టండి

◆ **డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి నాయక్,మల్లం మహేష్**



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 1:-** డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ లను నిర్మూలించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవినాయక్, మల్లం మహేష్ కోరారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త యువ చైతన్య సైకిల్ యాత్ర లో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో యాత్ర వచ్చిన సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు మద్యపానం వల్ల యువత చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని అన్నారు. గంజాయి నిర్మూలన, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల రటద్దు చేయాలని గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల పల్లెల్లో డ్రగ్స్ గంజాయి యువతను చెడు మార్గంలో పట్టిస్తుందని అన్నారు. డ్రగ్స్ గంజాయి బారిన పడుతున్న యువత సామాజిక బాధ్యతలు మరిచిపోయి అయిపోయింది అనేక అగైత్యాలకు పాల్పడుతూ తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను డ్రగ్స్ గంజాయి మత్తులో మద్యం మత్తులో ముంచుతున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయి నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగం తీసుకోవాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది మరచి ఇప్పటివరకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు కల్పించడం లేదు కేవలం కొన్ని లక్షల ఉద్యోగాలు మాత్రమే భారతి చేసింది నిరుద్యోగ సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా నిరుద్యోగ యువతను మతం మత్తులో కులం మత్తులో డ్రగ్స్ గంజాయి మత్తులో ఉండేలా పాలన సాగిస్తుందన్నారు. యువతను తమ ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుంది. యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సామాజిక చైతన్యంతో సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయింది దానిని నివారించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తుంది లక్షల మంది విద్యార్థి నిరుద్యోగ యువత డ్రగ్స్ గంజాయి బారినపడి తమ యవ్వనాన్ని కోల్పోతున్నారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల మూలంగా లక్షల రూపాయలు అప్పులపాలై జీవితాలను కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. నేటి విద్యార్థులు యువత గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైకిల్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, వడ్డగాని మహేష్, గద్దపాటి సుధాకర్, పోకల శశిధర్, రాజేష్, సాయితేజ పాల్గొన్నారు.

### పంచ జ్యోతిర్లింగ దర్శన యాత్రకు

# భారత్ గౌర్ ప్రత్యేక రైలు



**మెదక్ నవభూమిప్రతినిధి:**పంచ (05) జ్యోతిర్లింగ దర్శన యాత్రకు భారత్ గౌరవ ప్రత్యేక పర్యాటక రైలు నడుపుతున్నట్లుటూరిస్ట్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రం లో రైల్ వే స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టూరిస్ట్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతు తీర్థ యాత్రల కోసం భారత ప్రభుత్వం ప్రత్యేకమైన భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ను ఏర్పాటు చేసిందని మెదక్ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకుని ప్రముఖ పుణ్య క్షేత్రాలు దర్శించుకోవాలని టూరిస్ట్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్ కోరారు. ఈ ట్రైన్ సికింద్రాబాద్ నుండి ఈ నెల 16 న బయలుదేరుతుందని యాత్రికుల దర్శన ప్రదేశాల గురించి ఆయన వివరిస్తూ మహాకాళేశ్వర్ ఓంకారేశ్వర్ ,త్రయంబకేశ్వర్, భీమశంకర్ ,గ్రూష్ణేశ్వర్ ఈ ఐదు జ్యోతిర్లింగాల దర్శనంతో పాటు పంచ జ్యోతిర్లింగాలు నుండి అంబేద్కర్ జన్మస్థానం వరకు కవర్ చేస్తుంది పేర్కొన్నారు.రైలు బయలుదేరి సమయం గురించి వివరిస్తూ 16వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుండి సికింద్రాబాద్ నుంచి కామారెడ్డి,నిజామాబాద్, ధర్మాబాద్, మద్గెడు, నాందేడ్ ,పూర్ణా మీదుగా ఉజ్జయినిప్రయాణంకొనసాగుతుందన్నారు. దీనికి గాను స్లీపర్ ఒక్కరికి 14,600,థర్డ్ ఏ సి 22,900 సెకండ్ ఏ సి 29,900 ఉన్నట్టు వెల్లడించారు. ప్రతి కోచ్ కు ఒక కెమెరా , సెక్యూరిటీ గార్డ్, టూరిస్ట్ మేనేజర్ ఉంటాడని పేర్కొన్నారు. పర్యాటకులకు 09 రోజులుయాత్ర సమయంలో పర్యాటకులకు ఒక్కరికి ప్యాకేజీలో రోజుకు మూడు భోజనాలు వసతి పర్యాటక రవాణా సౌకర్యాలు ప్రతి భోగిలో ఐ ఆర్ సి టి సి సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. మెదక్ జిల్లా వాసులు ఈ అవకాశం తప్పకుండా వినియోగించుకోవాలని ఐ .ఆర్ సి టి సి. భావిస్తుందని తెలిపారు మరింత సమాచారం కోసం వెబ్సైట్ %ఘఘ. అతీష్టిశీబతీఅంఎ. ఏశీఎ ఫోన్ నెంబర్ 9701360701,9281030740, 9281030749,9281030711, 9281030726 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమం లో టూరిజం శాఖ బాద్యులు నరేష్, ప్రశాంత్ లు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

◆ **మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు** ◆ **జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్**

**సిరిసిల్ల ఆగస్టు 1 నవభూమి బ్యూరో :**ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సాయంత్రం నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని,జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు. వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుంది. పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో



కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది. మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి. ట్రాఫిక్ నియంత్రణపైన,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 01నవభూమి :**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 1వ. తేదీ నుండి 8వ. తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట 1 అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో సిరిసిల్ల సిడిపిఓ ఉమారాణిమాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టడం వలన ఇమ్యూనిటీ పెరుగుతుంది అని మెకోనియం బయటకు విసర్జింపబడుతుంది దీనివలన పిల్లలలో జాండిస్ లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి అని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని తల్లిపాల వలన తల్లి బిడ్డల అనుబంధం పెరుగుతుంది బ్రెస్ట్ క్యాన్సర్ లాంటివి రాకుండా ఉంటాయి ప్రసవం తర్వాత గర్భాశయం యదా స్థానం లోకి వెళుతుంది అలాగే తల్లి బిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుందని తల్లీ పాలు తాగిన బిడ్డలు ఎక్కువ తెలివితేటలతో ఉంటారని తెలియజేయడం జరిగింది తల్లిపాలు ఇవ్వకుండా పోత పాలు పట్టిన పిల్లలు ఎక్కువగా అనారోగ్యం బారినపడుతారని బిడ్డ యొక్క పెరుగుదల సరిగా ఉండదని తల్లిపాల వలన బిడ్డకు శుభ్రమైన పాలను అందించగలుగుతామని తల్లిదండ్రులకి ఖర్చు కూడా తగ్గుతుందని శ్రమ కూడా తగ్గుతుందని తెలియజేయడం జరిగింది కావున ప్రతి ఒక్క గర్భిణి ఇప్పటినుండి తన బిడ్డకు తన పాలు పట్టాలని దృఢ సంకల్పంతో ఉండాలని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో సూపర్ వైజర్ జి. కళావతి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొనడం జరిగింది. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఎల్లారెడ్డిపేట1 నూతన అంగన్వాడి కేంద్రం ను ప్రారంభించడం జరిగింది



# విద్యాసామాగ్రి అందజేసిన మేకల నాగరాజు





**పెన్‌పహాడ్ ఆగస్టు 1(నవభూమి):** మండల పరిధిలోని యుపిఎస్ దోస పహాడ్ పాఠశాలకు మేకల మంగమ్మ నాగరాజు దంపతుల కుమారుడు మేకల విక్రం పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు 6500 రూపాయల విలువ గల ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు చెక్ మార్లు, శుక్రవారం వారి తండ్రిగారైన మేకల నాగరాజు విద్యార్థులకు అందజేశారు. అంతేకాక పాఠశాలలోని పిల్లలకు ఎలాంటి హాని జరగకుండా పిచ్చి మొక్కలు అధికంగా ఉండడంతో విషపురుగులు చేరకుండా తన బుల్డోజర్లతో పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయడం జరిగింది వారికి పాఠశాల తరపున ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పిండగ నరసయ్య, మామిడి వెంకన్న, కళ్యాణి విజయ కుమారి వై ఎంకన్న విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పోరాటాలే శరణ్యం

### ఉపాధ్యాయ, పాఠశాల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి - జిల్లా స్టీరింగ్ కమిటీ బాధ్యులు బలాస్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 1, నవభూమి ప్రతినిధి:** పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే పోరాటాలే మార్గమని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) జిల్లా స్టీరింగ్ కమిటీ బాధ్యులు బలాస్టి రమేష్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహబూబాబాద్‌లో నిర్వహించిన పాఠశాలల సముదాయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ఇప్పటికే 19 నెలలు గడుస్తున్నా పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు చాలా వరకు ఇంకా పరిష్కారం కాలేదని తెలిపారు. కొన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు మాత్రమే జీతం చెల్లిస్తూ, అన్ని యాజమాన్యాలకూ జీతాలు సమానంగా చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోందని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీకి ముఖ్యమంత్రి, విద్యాశాఖ అధికారులు ఇచ్చిన హామీల్లో చాలా వరకూ అమలు కాలేదని, ఇంకా అనేక సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. అన్ని పెండింగ్ బిల్లులు విడుదల చేయడం, రిటైర్డ్ ఉపాధ్యాయులకు పెన్షన్ హక్కులు కల్పించడం, సి.పి.ఎస్‌ను రద్దు చేసి ఓ.పి.ఎస్‌ను పునరుద్ధరించడం, పి.ఆర్.సి నివేదికను తక్షణమే తెప్పించి అమలు చేయడం, మోడల్ స్కూల్‌లలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించడం, కే.జి.బీ.వి ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయడం వంటి ముఖ్య డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే, ఆగస్టు 5న మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యు.ఎస్.పి.సి జిల్లా స్టీరింగ్ కమిటీ బాధ్యులు పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మండల బాధ్యులు బిక్షపతి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగరాజు, కుమారస్వామి, ప్రభాకర్, యుగేందర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలి

**చిన్నంబావి ఆగస్టు 1 నవభూమి :**శ్రీశైలం నిర్వాసితులకు ఇచ్చిన మాటను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల పోరాట సమితి నాయకులు కే పెద్ద మల్లయ్య మాదాసి కురువ అన్నారు .శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జటప్రోలు గ్రామానికి విచ్చేసిన సందర్భంగా శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవోను అమలు చేసే విషయమై జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదరం రాజనర్సింహకు అప్ప చెప్పడం జరిగింది త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. చిన్నంబావి మండలం వెల్లటూరు గ్రామానికి ఉపముఖ్యమంత్రి విక్రమార్క వస్తున్న సందర్భంగా వారికి కూడా విలేకరుల ద్వారా ఇట్టి విషయాన్ని ఆయన దృష్టికి కూడా తెలియజేస్తున్నాము. మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టి పెట్టి నిర్వాసితుల జీవితాలలో వెలుగులు నింపాలని అన్నారు. ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యానికి గురైన జీవో 98 అమలు చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని చెప్పారు. లేనియెడల నిర్వాసితులకు పోరాటాలే మార్గం అని తెలిపారు .ఈ సమావేశంలో పాల్గొన్న వారు సుధాకర్, కాశన్న యాదవ్, మునిస్వామి.



# సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



**సిరిసిల్ల ఆగస్టు 1 నవభూమి బ్యూరో :** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని స్కాం లే గొర్రెల పంపిణీ లో స్కాం మిషన్ భగీరథ లో స్కాం మిషన్ కాకతీయ లో స్కాం ఇలా చెప్పుకుంటూ పోతే స్కాం లన్ని చేసి ప్రజల ధనాన్ని దోచుకుతిన్న దొంగలు ఈ బి ఆర్ ఎస్ నాయకులు కాబట్టే ప్రజలు విశ్వశించకుండా కాంగ్రెస్ పార్టీ కి ఓటేసి అధికారం ఇచ్చినారని సిరిసిల్ల లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పాత్రికేయుల సమావేశంలోసిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఎదో ఘన కార్యం సాధించినట్లుగా డబ్బాలు కొట్టుకుంటున్నారని అయినా సుప్రీం కోర్టు తీర్పు పై అసెంబ్లీ స్పీకర్ వారు సమాధానం ఇస్తా రన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వహయాంలో సంపాదించిన సొమ్ము తో విర్ర విగుతున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రేషన్ కార్డులు తొలగించనారన్నారు అలాగే వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వహయాంలో అత్యోదయ కార్డులు 13వేలు ఉంటే ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చాక 9వేలు తొలగించరన్నారు.బి ఆర్ ఎస్ గురించి ఎంత చెప్పిన తక్కువే అన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ను గౌరవిస్తూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అప్పుడు ఎంపీటీసీ జడ్పీటీసీ ఎవరిని బడితే వారిని బి ఆర్ ఎస్ లోకి కండువా కప్పి స్వాగతించలేదా ఇప్పటికైనా సోయి తెచ్చుకొని మాట్లాడాలన్నారు.ప్రజల కోసం పరితపిస్తూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.ఒక్క సిరిసిల్ల నియోజకవర్గం లో ఇప్పటి వరకు 90వేల రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ ఇయ్యాల రేషన్ షాపులోసన్న బియ్యం ఇస్తుంటే బి ఆర్ ఎస్ వాళ్లకు ఏం తోచక మమ్మల్ని ప్రజలు పట్టించుకోరానే ఈ రాజకీయ నాటకాలు వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరి బాలరాజు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చేర్మెన్ వెలుముల స్వరూప రెడ్డి, నేరెళ్ళ శ్రీకాంత్ గౌడ్, గోనె ఎల్లప్ప, పిస్కమధు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతగా పనిచేస్తాను

### ఏఎంసి కమిటీ డైరెక్టర్ ములుకల్ల శ్రీనివాస్



**మహదేవపూర్, ఆగస్ట్ 01, నవభూమి:** కాటారం వ్యవసాయ కమిటీ డైరెక్టర్ గా అవకాశం రావడం కాంగ్రెస్ పార్టీ నాకిచ్చిన భాద్యతగా భావించి పని చేస్తానని డైరెక్టర్ ముల్కల శ్రీనివాస్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ లో డైరెక్టర్ గా అవకాశం కల్పించిన ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీనుబాబులకు ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం రావడానికి తోడ్పడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, స్నేహితులకు, మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఈ అవకాశం ఏంతో గొప్పదిగా భావిస్తూ తనకు ఇచ్చిన భాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# వడ్డే బాలకృష్ణమ్మ మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన

### బీఆర్ఎస్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్



**వీపనగండ్ల,ఆగష్టు 2 నవభూమి:**మండల కేంద్రమైన వీపనగండ్ల గ్రామానికి చెందిన వడ్డే బాల కిష్టమ్మ కు (55) ఇద్దరు కూతుళ్లు పెద్ద కూతురు శశికళ కు కూతురు పుట్టిన కొన్ని రోజులకే భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో శశికళ కూతురును తీసుకుని తల్లి బాలకిష్టమ్మా వద్దకు వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేది.శశికళ అనారోగ్యంతో మృతి చెందడంతో బాలకిష్టమ్మా తన మనమరాలు అలివేల ను తనే వద్దే స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తుంది.బాలకిష్టమ్మా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందడంతో మనమరాలు అలివేల అనాధగా మిగిలిపోయింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు ముంతా మల్లయ్య యాదవ్ మృతురాలికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కురుమయ్య, శేఖర్, నరేందర్, లక్ష్మణ్, కృష్ణ,వీరబాబు తదితరులు ఉన్నారు.

# యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు:ఎస్ఐ



**సిరిసిల్ల ఆగస్టు 1 నవభూమి బ్యూరో :**లిచెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయలి.రుద్రంగి పరిధిలోని మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని తనిఖీ చేసిన ఎస్.ఐ శ్రీనివాస్.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ..... యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన , బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యవసాయ అధికారులు సూచించిన దాని ప్రకారం రైతులు యూరియా వాడుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు యూరియా వాడిన ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు.ఎస్.ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మానవసేవే...మాధవసేవ

**మహాముత్తారం ఆగస్టు01 నవభూమి:** మహాముత్తారం మండలం యామనపల్లి గ్రామానికి చెందిన కుందారపు నరసయ్య భార్య లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండగా "సామాజిక సేవ యూత్" సభ్యులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మానవసేవే మాధవ సేవ అని ఆపదలో ఉన్న కుటుంబానికి చేయూతనందించారు. తోటి యువకులు అంతా రేపటి భవిష్యత్తుకు పునాది బలం కావాలని సామాజిక సేవ యూత్ సభ్యులు ఆకాంక్షించారు. సాటి మనుషులను ఆదుకోవడంలో దయా గుణం కలిగి ఉండడం ప్రతి మనిషి కర్తవ్యం కావాలని యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ యూత్ సభ్యులు జనగాం రాజారాం, జాడి తరుణ్, జాడి మంజునాథ్, రత్నం రఘు తదితరులు పాల్గొన్నారు.



### పోటీ పరీక్షల్లో రాణించేందుకు

# ఆన్లైన్ తరగతులు ఎంతో ముఖ్యం



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 01 నవభూమి:** ఎల్లారెడ్డిపేట అన్ అకాడమీ ద్వారా అందించే ఉచిత శిక్షణ విద్యార్థులు అన్ని జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించేందుకు మంచి అవకాశమని,సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ ఇంటర్%డ% డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్ అకాడమీ ఆన్లైన్ క్లాస్ లను శుక్రవారం కేకే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా లికలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి విద్య ద్వారానే సమాజ, వ్యక్తిగత మార్పుసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత ఆన్లైన్ శిక్షణ తరగతులు కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠాలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. మళ్ళీ సాయంకాలం వాటిని మరోసారి చదువుకోవాలని పేర్కొన్నారు. పాఠాల్లో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్ ఇతర పాఠ్యాంశాల్లో వచ్చే టెస్ట్ సిరీస్ ను ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐఐటీ, జే ఈ ఈ, నీట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో మంచి ప్రతిభ చూపించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.దేశంలోని నిపుణులైన టీచర్ల చే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామన్నారు.ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు.కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేరా బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కళాశాలప్రిన్సిపాల్ఉపాధ్యాయులువిద్యార్థులు,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని ప్రముఖ హొటల్‌కి

# రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం వారి నోటీసులు

◆ **30 వేల రూపాయల భారీ జరిమానా!!**





**సిరిసిల్ల ఆగస్టు1 నవభూమి బ్యూరో :**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు రెస్టారెంట్లలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక దాడులు..తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ తర్వాత ఉన్నతాధికారులు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి , . శ్రీషిక ,పి.స్వాతి,.అంకిత్ రెడ్డి లతో కూడిన బృందం వేములవాడ మండల కేంద్రంలో గల తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడమ్,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను, కుళ్లిపోయిన ఉడికిన గుడ్లు హానికర రసాయనాలతో కూడినటువంటి కృత్రిమ రంగులను బిరియాని ఇతర ఆహార తయారీకి ఉపయోగించడం,గుర్తించడం జరిగింది. రెస్టారెంట్ నందు 20 వేల 500 రూపాయల విలువ గల సుమారు 70 కిలోల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన టీ పౌడర్ ఇతర ముడి సరుకులు, లేబుల్ డిఫెన్స్ కలిగినటువంటి కాజు, మసాలా పొడులు, మిగిలి ఉంచిన బిర్యాని, ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హొటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్ఫోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది, ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా మునిసిపల్ అధికారుల సమన్వయంతో హొటల్ నందు పూర్తిగా అపరిశుభ్ర వాతావరణ ఉన్నందున ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 మున్సిపల్ చట్టం 2019 ని ఉల్లంఘించినందుకు గాను వేములవాడ మున్సిపల్ అధికారులచే 30 వేల రూపాయల జరిమానా విధించి రెస్టారెంట్ ను తదుపరి రెక్టిఫికేషన్ చర్యల నిమిత్తం తాత్కాలికంగా మూసి వేయించడం జరిగింది.అదేవిధంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల రుచి హొటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం, ఫుడ్ హ్యాండ్లర్స్,గ్లౌజ్ హెయిర్ క్యాప్స్ ధరించకపోవడం, పండిన ఆహారంపై మూతలు కప్పకపోవడం, ఈగలతో కూడిన ఆహారం ఉండడం, మూతలతో కూడిన డస్ట్ బిన్స్ వాడకపోవడం, పెస్ట్ కంట్రోల్ లేకపోవడం, స్టోర్ రూమ్ లో వంటకు ఉపయోగించేటువంటి నాణ్యతలేని ముడి సరుకులు ఉండడం, కుళ్ళిపోయిన ఫంగల్ ఇన్ఫెస్టేడ్ కాలిఫ్లవర్ క్యారెట్ ఇతర కూరగాయలు ఆహార తయారీకి ఉపయోగించడం కాలం చెల్లిన ముడి సరుకులు, హొటల్ యాజమాన్యం కలిగి ఉండాల్సినటువంటి తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడం తో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం 2006 ఉల్లంఘించినందుకు గాను, వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది అనుమానిత ఆహార పదార్థాల శాంపులను సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ లో గల ల్యాబ్ కు పంపించడం జరిగింది.

అదేవిధంగా వెయ్యి రూపాయల విలువగల 5 కిలోల పురుగులతో కూడిన మైదాపిండి, కుళ్లిపోయిన కూరగాయలు, కాలం చెల్లిన ముడి సరుకులను ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది,అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

### ఝాన్సీరెడ్డి గురించి మాట్లాడే స్థాయి

# బీఆర్ఎస్ నాయకులకు లేదు

◆ **పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి**

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 01:**జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి గౌడ్ శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ..టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని,ఝాన్సీ రెడ్డిని జడ్పీటీసీ గా నిలబడమని అడుగుతున్న నాయకులు ముందు మీ నాయకుడు ఎక్కడ నిలబడతాడో ముందు అడిగి తెలుసుకోండని? ఝాన్సీ రెడ్డి టీపీసీసీ స్థాయి పదవిలో ఉన్నారన్నారని,మీ ఎర్రబెల్లినే బీఆర్ఎస్ లో ఏ పదవి లేకుండా వున్నాడన్న విషయం మీరు గుర్తుంచుకోవాలని,కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేకే ఈ చిల్లర ప్రచారాలు చేస్తున్నారని,మీరు చేసే ప్రచారాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని,దమ్ముంటే మీ ఎర్రబెల్లిని జడ్పీటీసీగా నిలబడి గెలవమనండని?స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం మీరు చేసే స్టంట్లు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు స్థాయిని తగ్గట్టు మాట్లాడితే మంచిదని,ఝాన్సీరెడ్డి భారత దేశ పౌరసత్వం గురించి మాట్లాడే స్థాయి బీఆర్ఎస్ పార్టీకి,మీకు లేదని,మీరు ఎన్నికల ముందు చేసిన స్టంట్లు అన్ని ప్రజలకు తెలుసని,ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో లేదని గుర్తించి వాళ్ళ పని వాళ్ళు చేసుకుంటే మంచిదని చెప్పారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మదార్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, జలగం కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఇలేష్ యాదవ్, బొమ్మగాని భాస్కర్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్‌టిఎఫ్‌ఐ జెండా ఆవిష్కరించిన,యుటిఎఫ్ నాయకులు ఆర్.రామన్ గౌడు, యుటిఎఫ్ జిల్లా నాయకులు






**వీపనగండ్ల ఆగస్టు 2 నవభూమి :** ఎస్టిఎఫ్ఐ(అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల ఫెడరేషన్)జెండాను శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో సీనియర్ యుటిఎఫ్ నాయకులు ఆర్.రామన్ గౌడు ఎగరవేశారు. ఈనెల 6న కలకత్తాలో జరిగే ఎస్టిఎఫ్ఐ తొమ్మిదవ వార్షిక సమావేశాలు విజయవంతం కావాలని కోరుతూ జెండా ఆవిష్కరించారు. తదంతరం గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య మాట్లాడుతూ,,, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక హక్కులను కాపాడాలని, వీరి హక్కుల పరిరక్షణ కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పట్ల అవలంబిస్తున్న వెతిరేకవిధానాలను వారు ఎండగట్టారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుకి కే. జ్యోతి,జిల్లా కార్యదర్శి ఎండీ.హామీద్ ,వెంకటయ్య, మల్లికార్జున్, యం.శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి మండల అధ్యక్షుడిగా బొద్దుల జగదీశ్వర్

**రామగిరి, ఆగస్టు 01 నవభూమి న్యూస్:**రామగిరి మండలం ఆర్ ఎం పి, పీఎంపీ సంఘం మండల అధ్యక్షునిగా మూడోసారి బొద్దుల జగదీశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని ఆర్ఎంపీ భవనంలో డివిజన్ అధ్యక్షులు కె.వి చారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడుగా బొద్దుల జగదీశ్వర్, జనరల్ సెక్రెటరీగా గండి పైడయ్య, కోశాధికారిగా నాంసాని సందీప్, ఉపాధ్యక్షులుగా సుంకే ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మండల ఆర్ఎంపీ డాక్టర్లు ఎన్నుకోబడిన నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు ఆనంద్, శంకర్, అశోక్, నరసింహారెడ్డి, బుద్ధార్తి వెంకటేష్, సుభాష్, సిరిపురం సదానందం , రవికుమార్ , వొళలా మల్లేష్, సిహెచ్ మాణిక్యం, రాజు, సిహెచ్ అనిల్, రామచంద్ర రెడ్డి, బ్రహ్మం, రాము తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 01:**ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రజల సమస్యలపై తక్షణమే స్పందన.హైదరాబాద్: గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం.అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పించన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా, నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని యశస్విని రెడ్డి అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం కోసం అనుసంధానం జరగాలనే దృష్టితో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్టు, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉన్నదన్న బలమైన సందేశాన్ని పంపినట్టు పర్యవేక్షకులు అభిప్రాయపడ్డారు.



